PRGI - TGTEL/25/A0348

జాతీయ తెలుగు దినపత్రిక

Published by
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్

# సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

మంగళవారం 13-10-2026 | పేజీలు : 8 | వెల రు : 2/- | సంపుటి : 2 సంచిక :133 | ప్రచురణ: సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్



## ఫారం-6పై ఎటువంటి తీర్పు వెలువరించలేదు

### బిహార్ 'సర్' ప్రక్రియ విషయంలో సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది.

**బిహార్ 'సర్' ప్రక్రియ విషయంలో సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. కొత్త ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలనుకునేవారు నింపాల్సిన ఫారం-6 లో తాము ఎలాంటి సవరణలనూ ఆమోదించలేదని స్పష్టం చేసింది. తాము బిహార్ సర్‌కు సంబంధించిన తీర్పు వెలువరించినప్పుడు అందులో కొత్త ఫారం-6 లేదని పేర్కొంది.**

కొత్త ఫారం డిక్లరేషన్‌కు సుప్రీంకోర్టు ఆమోదం ఉందంటూ ఎన్నికల సంఘం చేసిన ప్రకటనని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తప్పుబట్టింది. చట్టబద్ధమైన నిబంధనలు సవరించకుండా ఫారం-6 లో ఎన్నికల సంఘం మార్పులు చేసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. అంతటితో ఆగకుండా అందరినీ నమ్మించేందుకు ఆ ఫారాన్ని సుప్రీంకోర్టు ఆమోదించినట్లు సెప్టెంబరు 26న తప్పుడు ప్రకటన జారీ చేసిందని ఆరోపించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో ఈసీ ఏకపక్ష నిర్ణయాలపై చర్యలకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది

2లో▸

## ఆర్థిక శాస్త్రంలో ఇద్దరికి నోబెల్ పురస్కారం




2లో▸

ఆర్థిక శాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది. 2026 సంవత్సరానికి గానూ ఇద్దరికి దీనిని అందించనుంది. 'స్థూల ఆర్థిక స్థిరీకరణకు సూక్ష్మ ఆర్థిక పునాదులు' అంశంపై అమెరికాకు చెందిన రాబర్ట్ ఇ. హాల్ మైఖేల్ వుడ్‌ఫోర్డ్‌లు ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. వైద్యవిభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రకటన నేటితో ముగిసింది.

## ఫారం-6పై ఎటువంటి తీర్పు వెలువరించలేదు



2లో▸

బిహార్ 'సర్' ప్రక్రియ విషయంలో సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. కొత్త ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలనుకునేవారు నింపాల్సిన ఫారం-6 లో తాము ఎలాంటి సవరణలనూ ఆమోదించలేదని స్పష్టం చేసింది.

## పెట్టుబడిదారులకు అండగా కూటమి ప్రభుత్వం: డిప్యూటీ సీఎం



కాకినాడ, 16 ఎంఓయూల ద్వారా రూ.4,652 కోట్లు పెట్టుబడులు, రూ.2,090 కోట్లతో పూర్తయిన 4 ప్రత్యేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరగడం శుభసూచకమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్గధామంగా మారుస్తోందని అన్నారు.

## కాకినాడ సీఐఐ సదస్సులో రూ.4,256 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు: లోకేశ్



కాకినాడ కేంద్రంగా గోదావరి జిల్లాల్లో పెట్టుబడుల జోరు పెంచేలా సోమవారం నిర్వహించిన సీఐఐ ప్రాంతీయ సదస్సులో రూ.4,256 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ పెట్టుబడులతో 14 వేల మందికి పైగా ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందని తెలిపారు.

మిగతాది 2లో

## ఎన్నికల్లో ఓటమి భయంతోనే మోదీ సర్కార్ 'సర్' ను అమలు చేస్తోంది.. సీఎం ధ్వజం

ఢిల్లీ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సర్కారుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్, బిహార్, మహారాష్ట్రలో సర్ (ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ) ఎక్కడ తీసేశారో అక్కడ బీజేపీ గెలుస్తోందని ధ్వజమెత్తారు. మతాలు, ప్రాంతాల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని దుయ్యబట్టారు. మనుగడ లేని రాష్ట్రాల్లో ఇతర పార్టీలు గెలుస్తున్నాయని వెల్లడించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు.




2014లో 81 కోట్ల ఓట్లు వచ్చాయని.. 2019లో 91 కోట్ల ఓట్లు, 2023లో 97 కోట్ల ఓట్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. ఇప్పటికే 13 కోట్ల ఓట్లు తొలగించారని, ఇప్పుడు ఉన్న జనాభా ఎంత అని ప్రశ్నించారు. జనాభా పెరుగుతుంటే ఓట్లు ఎలా తగ్గుతున్నాయి..? అని నిలదీశారు. ఈ విషయంలో ఎవరు సమాధానం చెబుతారని అడిగారు.

## బీరు ఫ్యాక్టరీలపై ఉన్న ప్రేమ..

### కోట్ల మంది ప్రజలపై లేదు: హరీశ్‌రావు




- సీఎం రేవంత్‌రెడ్డి వైఫల్యం వల్లే రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఏర్పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కారణంగా రైతులు ఇబ్బందిపడుతున్నారని పేర్కొన్నారు.
- "రైతుల కంటే ముఖ్యమైన అంశం ప్రభుత్వానికి ఏమి ఉంటుంది..? దేవాదుల, కల్వకుర్తిలో నీళ్లు లిఫ్ట్ చేసి ఉంటే కరవే ఉండేది కాదు.

2లో▸

## మోదీ ప్రభుత్వం ఓటు చోరీ చేస్తోంది: మంత్రి ధ్వజం

పేజ 2లో ▶



సర్(ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియ ద్వారా అర్హులైన ఓటర్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు కేంద్ర ఎన్నికల సంఘంపై విమర్శలు చేశారు. ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపుతో ఢిల్లీలో నిరసనకు దిగారు. సుప్రీంకోర్టు వరకు మార్చ్ నిర్వహించే ప్రయత్నం చేస్తామని కాంగ్రెస్ నేతలు తెలిపారు.

## భాజపా వ్యతిరేకుల ఓట్లు తొలగించాలని సీఈసీకి టాస్క్ ఇచ్చారు: సీఎం రేవంత్



2లో▸

# సంపాదకీయం

## సుప్రీంకోర్టు సీరియస్‌గా ఉంటేనే!

ఏది నిజం? ఏది అబద్ధం! అని ఎవరు చెప్పాలి? ఎవరి మాటలు నమ్మాలి? ఇంత పెద్ద దేశంలో ఏది సత్యమో? ఏది అసత్యమో? చెప్పగలిగే వ్యవస్థే లేదా? ప్రజలలో విశ్వాసం నింపగలిగే వ్యవస్థ ఒక్కటి కూడా మిగలలేదా? ప్రభుత్వాలకు భయపడుతూనో లేక ప్రభుత్వాలను తిట్టుకుంటూనో బతికేయాలా? ఓటర్ల జాబితా నిశిత పరిశీలన పేరిట ఓట్ల చోరీ జరుగుతోందన్న ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం ఉందా? ఈ అంశంపై ప్రభుత్వంగానీ, ఎన్నికల కమిషన్‌గానీ ఎందుకు నోరు మెదపడం లేదు? ఆందోళనలతో దేశ రాజధాని అట్టుడుకుతున్నప్పటికీ న్యాయ వ్యవస్థ సైతం ఎందుకు మౌనంగా ఉంటోంది? ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాథమిక హక్కు అయిన ఓటును చోరీ చేస్తున్నారని ఆరోపిస్తున్నప్పుడు అందులో నిజం ఉందో లేదో చెప్పాల్సిన బాధ్యత సంబంధిత వ్యవస్థలకు లేదా? దేశ ప్రజలను వేధిస్తున్న ప్రశ్నలు ఇవి! ఎస్ఐఆర్ విషయంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు వివాదం ఎందుకు ఏర్పడింది? అన్న ప్రశ్నకు కూడా సమాధానం లభించడం లేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో అటు ప్రతిపక్ష పార్టీలు, ఇటు కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఎన్నికల కమిషన్ బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోవడం ఏమిటి? తాము ఆదేశాలు ఇవ్వకపోయినా ఫాం--6లో మార్పులు చేశారని స్వయంగా సుప్రీంకోర్టు చెబుతున్నప్పటికీ... ఆ విషయమై దేశ ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌కు లేదా? దేశంలో ఓట్ చోరీ జరుగుతోందని ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ చాలా కాలంగా ఆరోపిస్తున్నారు. అయితే, ఎస్ఐఆర్ విషయంలో ఎన్నికల కమిషనర్ల మధ్య తీవ్ర విభేదాలు చోటుచేసుకున్నాయని ఒక ఆంగ్ల పత్రిక వార్త ప్రచురించే వరకు ఓటు చోరీ అంశాన్ని ప్రజలు సీరియస్‌గా తీసుకోలేదు. ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వాలు ఏర్పడుతూనే ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ ఎన్నిక సందర్భంగా ఈ ప్రక్రియపై చర్చ తీవ్రంగా వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సుప్రీంకోర్టును ఆశ్రయించి స్వయంగా కోర్టులో వాదించారు. అయితే ఓటర్లను అక్రమంగా తొలగిస్తున్నారన్న ఆధారాలు ఉంటే మళ్లీ తమను ఆశ్రయించవచ్చునని పేర్కొంటూ సుప్రీంకోర్టు ఆ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో తొలగించిన ఓటర్లను ఎన్నికల తర్వాత మళ్లీ జోడించినట్టుగా వార్తలు వచ్చాయి. దీంతో ప్రతిపక్షాల ఆరోపణలకు బలం చేకూరినట్టయింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. ప్రతిపక్షాలతో కాక్రోచ్ జనతా పార్టీ కూడా స్వరం కలిపింది. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్టుగా జ్ఞానేశ్ కుమార్ అనే ఒక్క వ్యక్తి అనుకుంటే 13 కోట్ల మంది ఓటర్లను జాబితాల నుంచి తొలగించగలరా? ఇంత పెద్ద దేశంలో, ఎన్నికల కమిషన్ అజమాయిషీలో లక్షలాది మంది ఉద్యోగులు పనిచేస్తారు. జ్ఞానేశ్ కుమార్ కోరుకున్నంత మాత్రాన వాళ్లందరూ తప్పుడు పనులు చేయడానికి సిద్ధపడతారా?

సందట్లో సడేమియా అన్నట్టుగా 2024లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో కూడా ఫలితాలు తారుమారు అయ్యాయని కొందరు ఆరోపించడం మొదలెట్టారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఎన్నికల ఫలితాలు ఉంటే ప్రజల్లో అశాంతి ఏర్పడదా? 'దున్నపోతు ఈనింది అంటే దూడను కట్టేయమను' అన్న చందంగా కొంత మంది స్వరం కలిపారు. ఆంధ్రప్రదేశ్ విషయమే తీసుకుందాం! ఆ రాష్ట్రంలో కూడా ఎన్నికల విధుల్లో లక్షలాది మంది ఉద్యోగులు పాల్గొన్నారు. వారిలో తెలుగుదేశం పార్టీ అభిమానులతో పాటు వైసీపీ అభిమానులు కూడా ఉంటారు కదా? ఉన్న ఓట్ల సంఖ్య కంటే అధికంగా ఓట్లు పోలైనట్టుగా రికార్డులు సృష్టించినా, ఈవీఎంలలో మార్పులు చేసినా వైసీపీ అభిమానులు ఊరుకుంటారా? ఎన్నికల సందర్భంగా రిగ్గింగ్ చేయడం, దొంగ ఓట్లు వేయడం మనకు తెలిసిందే. ఇప్పుడు సరికొత్త అంశాలు తెర మీదకు వస్తున్నాయి. పోలింగ్ కేంద్రాలలో మొత్తం ఓట్లు ఎన్ని? పోలైన ఓట్లు ఎన్ని? అన్నది సరిచూసుకొని ప్రిసైడింగ్ అధికారి సంతకం చేస్తారు. బ్యాలెట్ పత్రాలతో ఎన్నికలు జరిగినప్పుడు ఓట్ల రిగ్గింగ్ జరిగిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈవీఎంల వాడకం మొదలయ్యాక రిగ్గింగ్ ఆరోపణలు తెరమరుగయ్యాయి. అయితే ఓడిన పార్టీలు ఫలితాలు వెలువడిన తర్వాత ఈవీఎంల గోల్‌మాల్ జరిగిందని కొద్ది రోజులు ఆరోపించి, ఆనక మౌనంగా ఉండిపోతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎన్నికలు జరిగి రెండున్నరేళ్లు పూర్తవుతున్న వేళ ప్రజా తీర్పును తారుమారు చేశారన్న వాదనలు మొదలయ్యాయి. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి సహా ఆయనకు మద్దతు ఇస్తున్న వారందరూ ఈ వాదనలను నమ్ముతున్నారు. జగన్‌రెడ్డి పాలనను ప్రజలు తిరస్కరించారన్న వాస్తవాన్ని అంగీకరించలేకపోతున్నారు. బటన్లు నొక్కడం ద్వారా జగన్‌రెడ్డి అద్భుతమైన పాలన అందించారని ఇలాంటి వారంతా బలంగా నమ్ముతున్నారు. ఈ క్రమంలో గత ఎన్నికల్లో జగన్‌రెడ్డి ఓడిపోలేదనేదాకా ప్రచారం చేస్తున్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి రాజకీయ పార్టీలు ఏవేవో చెబుతుంటాయి. నిజానికి వారు కూడా తమ వాదనలను సీరియస్‌గా తీసుకోరు. అయితే మేధావులు, తటస్థ వాదులమని చెప్పుకొనేవారు కూడా ఈవీఎంల గోల్‌మాల్ జరిగిందని మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది. 2019 ఎన్నికల తర్వాత ఓటమి నెపాన్ని ఈవీఎంలపై వేయడానికి చంద్రబాబు ప్రయత్నించినప్పుడు ఎగతాళి చేసినవాళ్లు కూడా ఇప్పుడు ఈవీఎంలను నిందించే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉంది. 'ఎన్నికల్లో మేమే గెలిచాం లేదా ఫలానా వాళు గెలిచారు. గెలిచినవాళ్లే పరాజితులు' అని చెప్పుకోవడం వల్ల ఆత్మానందం లభిస్తే లభించవచ్చునుగానీ సామాన్య ప్రజలకు వ్యవస్థల పట్ల నమ్మకం పోతుందన్న వాస్తవాన్ని మేధావులుగా చలామణి అవుతున్న వాళ్లు ఆలోచించాలి కదా!

### అదే జరిగి ఉంటే...

జాతీయ స్థాయిలో ఓట్ చోరీ జరుగుతోందన్న ఆరోపణల విషయానికి వద్దాం! ఇందులో ఎంత నిజం ఉంది? ఎన్నికల కమిషనే ఈ అక్రమానికి పాల్పడుతోందా? లేక రాజకీయ పార్టీలు ఆ పని చేస్తున్నాయా? అన్నది తేలాల్సి ఉంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ పని చేయిస్తున్నారన్నది ప్రతిపక్షాల తాజా ఆరోపణ. ఓట్ల చోరీ ద్వారా భారతీయ జనతా పార్టీ వరుస విజయాలు సాధిస్తోందన్న ఆరోపణలే నిజమైతే 2024లో బీజేపీ సొంతంగా మెజారిటీ సీట్లు సాధించలేకపోవడం ఏమిటి? ఎన్నికల ప్రచారం సందర్భంగా చెప్పుకున్నట్టుగా సొంతంగా 400 సీట్లు గెలవడానికి ఎవరు అడ్డొస్తారు? ఇలాంటి సందేహాల నడుమ ప్రతిపక్షాల ఆరోపణల్లో పస లేదేమోనన్న సందేహం కలుగుతోంది. అయితే, ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా అక్రమ వలసదారులు, డూప్లికేట్ ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తారు. మన దేశంలో పలువురికి ఒకచోటికంటే ఎక్కువ చోట్ల ఓటు హక్కు ఉంటోంది. హైదరాబాద్ విషయమే తీసుకుందాం! తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన వారితో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు కూడా హైదరాబాద్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వారిలో అత్యధికులకు తమ స్వస్థలాలతో పాటు హైదరాబాద్‌లో కూడా ఓటు హక్కు ఉంటోంది. ఎస్ఐఆర్ వల్ల ఇలాంటి వారి ఓట్లు తొలగిపోతాయి. జరగాల్సింది ఇదే! అయితే రాజకీయ పార్టీల కుయుక్తుల వల్ల ఓట్ల తొలగింపు జరుగుతున్నట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక వర్గం వారి ఓట్ల తొలగింపుపై భారతీయ జనతా పార్టీ దృష్టి పెట్టిందని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ పాత్ర ఏమిటి? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒక్కరే దేశవ్యాప్తంగా ఓట్లు తొలగించలేరు కదా? లక్షలాది మంది బీఎల్ఓలు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొంటున్నప్పుడు వారిలో అన్ని వర్గాల వారూ ఉంటారు. వాళ్లందరూ బీజేపీకి అనుకూలంగా పనిచేశారని చెప్పలేం కదా? బీఎల్ఓల పనితీరులో లోపాలు ఉంటే ఉండవచ్చునుగానీ మొత్తం ప్రక్రియ అపసవ్యం అని చెప్పలేని పరిస్థితి. శుక్రవారం నాడు కొన్ని ఉప ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అన్ని చోట్లా అధికార పార్టీయే గెలిచింది. తమిళనాడు విషయమే తీసుకుందాం! తాజా ఎన్నికల్లో అన్నాడీఎంకే తరపున నెగ్గి ముఖ్యమంత్రి విజయ్ పార్టీలో చేరిన ఇద్దరు రాజీనామా చేయడంతో జరిగిన ఉప ఎన్నికల్లో అధికార పార్టీనే గెలిచింది. ఆ రెండు నియోజకవర్గాలూ అన్నాడీఎంకెకు బలమైన సీట్లు. కానీ ఈ రెండు చోట్లా డీఎంకే ద్వితీయ స్థానానికే పరిమితమైంది. కేంద్రంలో బీజేపీ పెద్దలు, డీఎంకే అధినేతకు మధ్య లోపాయికారీ అవగాహన ఉందని ప్రచారం ఉంది. అలాంటప్పుడు అక్కడ ఫలితాలు డీఎంకేకు అనుకూలంగా రావాలి కదా? కానీ అధికార పార్టీకి అనుకూలంగానే ఫలితాలు వచ్చాయి కదా? ఈ నేపథ్యంలోనే ఓట్ చోరీపై ప్రతిపక్షాల ఆరోపణలు నమ్మాలో, ఎన్నికల కమిషన్ చెబుతున్నది నమ్మాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. సందేహాలు నివృత్తి చేయవలసినవారు మౌనంగా ఉండిపోవడంతో అనుమానాలు బలపడటం సహజం.ప్రతిపక్షాలతోపాటు కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన ఆందోళనను పోలీసు బలగాలను ప్రయోగించి అణచివేయడం సమస్యకు పరిష్కారం కాదు. ఎస్ఐఆర్

## భాజపా వ్యతిరేకుల ఓట్లు తొలగించాలని సీఈసీకి టాస్క్ ఇచ్చారు: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి
దిల్లీ: రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఓటు హక్కు కల్పించడానికి ూ×= చేపట్టారని సీఎం పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజల ఓట్లను తొలగించడానికే దీనిని వినియోగిస్తున్నారని ఆరోపించారు. దిల్లీలో సీఎం మీడియాతో మాట్లాడారు."మోదీ తన అధికారం నిలబెట్టుకునేందుకు గతంలో ఈడీ, సీబీఐ, ఇన్‌కమ్‌ట్యాక్స్ విభాగాలను వాడుకున్నారు. ఇప్పుడు వాటితో పని జరగడం లేదని.. ఎన్నికల కమిషన్‌ను వినియోగించుకుంటున్నారు. భాజపా వ్యతిరేకుల ఓట్లు తొలగించేందుకు ప్రస్తుతం ూ×=ను తెచ్చారు. తమ వ్యతిరేకుల ఓట్లు తొలగించాలని సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు టాస్క్ ఇచ్చారు. ప్రధానంగా భాజపాను వ్యతిరేకించేది.. యువత, నిరుద్యోగులు, పేదలు. వీరి ఓట్లను తొలగించాలని జ్ఞానేశ్‌కుమార్ చూస్తున్నారు. సీఈసీలో తప్పులు జరిగాయని మిగతా ఇద్దరు ఈసీలు వ్యతిరేకించారు. జ్ఞానేశ్‌కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని తేలింది. అలాంటి అధికారిని తొలగించేందుకు మోదీకి అభ్యంతరం ఏమిటి?""సర్ ప్రక్రియ జరగని రాష్ట్రాల్లో భాజపా ఓడిపోయింది. ఈ ప్రక్రియ జరిగిన బిహార్, బెంగాల్‌లో భాజపా గెలిచింది. దేశంలో జనాభా పెరుగుతుంటే ఓటర్ల సంఖ్య కూడా పెరగాలి కదా.. మరి ఎందుకు తగ్గింది?" అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

## బీరు ఫ్యాక్టరీలపై ఉన్న ప్రేమ.. కోట్ల మంది ప్రజలపై లేదు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి వైఫల్యం వల్లే రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఏర్పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కారణంగా రైతులు ఇబ్బందిపడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్ మీడియాతో మాట్లాడారు."రైతుల కంటే ముఖ్యమైన అంశం ప్రభుత్వానికి ఏమి ఉంటుంది..? దేవాదుల, కల్వకుర్తిలో నీళ్లు లిఫ్ట్ చేసి ఉంటే కరవే ఉండేది కాదు. ఎల్‌నినో ఉందని ముందే తెలిసినా.. నీళ్లు లిఫ్ట్ చేసి పెట్టుకోలేదు. సింగూరు ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తామని 29 టీఎంసీలు ఖాళీ చేశారు. పనులు చేయకుండా ప్రాజెక్టును వదిలేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాలకు తాగునీరు ఎలా? కోట్ల మందికి తాగునీరిచ్చే ఈ ప్రాజక్టు పట్ల ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు? ప్రస్తుతం సింగూరు ప్రాజెక్టులో 3 టీఎంసీలే ఉన్నా.. బీరు ఫ్యాక్టరీలకు నీళ్లిస్తున్నారు. బీరు ఫ్యాక్టరీలపై ఉన్న ప్రేమ.. కోట్ల మంది ప్రజలపై లేదు. లిక్కర్ కంపెనీలకు నీటి కొరత రావొద్దని ఆబ్కారీ మంత్రి చెబుతున్నారు. తాగునీటిని బీరు కంపెనీలకు ఇస్తోన్న మిమ్మల్ని ఏం చేయాలి" అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## కాకినాడ సీఐఐ సదస్సులో రూ.4,256 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు: లోకేశ్

మొదటిపేజీ తరువాయి
కాకినాడ: కాకినాడ కేంద్రంగా గోదావరి జిల్లాల్లో పెట్టుబడుల జోరు పెంచేలా సోమవారం నిర్వహించిన సీఐఐ ప్రాంతీయ సదస్సులో రూ. 4,256 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ పెట్టుబడులతో 14 వేల మందికి పైగా ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందని తెలిపారు. బ్లూ ఎకానమీ, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధిలో గోదావరి జిల్లాలు కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నాయని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలోని పెట్టుబడి అవకాశాలను పారిశ్రామికవేత్తలకు పరిచయం చేయడమే లక్ష్యంగా కాకినాడలో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం నుంచి కాకినాడ వరకు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని చెబుతూ.. వేగవంతమైన నిర్ణయాలు, పారిశ్రామిక అభివృద్ధికి ఏపీని ఎంచుకోవాలని పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన వీడియోను లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## మోదీ ప్రభుత్వం ఓటు చోరీ చేస్తోంది: మంత్రి ధ్వజం

మొదటిపేజీ తరువాయి
సర్(ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియ ద్వారా అర్హులైన ఓటర్లను తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు కేంద్ర ఎన్నికల సంఘంపై విమర్శలు చేశారు. ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపుతో ఢిల్లీలో నిరసనకు దిగారు. సుప్రీంకోర్టు వరకు మార్చ్ నిర్వహించే ప్రయత్నం చేస్తామని కాంగ్రెస్ నేతలు తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ సర్కారుపై తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సర్' ఉపయోగించుకొని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించిందని.. అర్హులైన ఓటర్లను తొలగించిందని ధ్వజమెత్తారు. బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీ చేస్తోందని ఫైర్ అయ్యారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న ధర్నాలో తెలంగాణ మంత్రులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. సర్‌ను రద్దు చేయాలని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పిలుపునిచ్చారని వ్యాఖ్యానించారు. సీఈసీ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుందని ఆగ్రహించారు. ఎన్నికల కార్యాలయం పక్షపాతం చూపిస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ తీరును తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే, పిలుపుతో ప్రజాస్వామ్య గొంతును వినిపించేందుకు తాము ఢిల్లీ వచ్చామని తెలిపారు.

## ఆర్థిక శాస్త్రంలో ఇద్దరికి నోబెల్ పురస్కారం

· మొదటిపేజీ తరువాయి
ఆర్థిక శాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాన్ని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది. 2026 సంవత్సరానికి గానూ ఇద్దరికి దీనిని అందించనుంది. 'స్థూల ఆర్థిక స్థిరీకరణకు సూక్ష్మ ఆర్థిక పునాదులు' అంశంపై అమెరికాకు చెందిన రాబర్ట్ ఇ. హాల్ మైఖేల్ వుడ్‌ఫోర్డ్‌లు ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. వైద్యవిభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రకటన నేటితో ముగిసింది.

కాలిఫోర్నియాకు చెందిన రాబర్ట్ ఇ. హాల్.. 1967లో మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మసాచుసెట్స్‌కు చెందిన వుడ్‌ఫోర్డ్ సైతం ఎమ్ఐటీ నుంచి 1983లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. కొలంబియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా ఉన్నారు. ఈ ఇద్దరు అభివృద్ధి చేసిన కొత్త ఆర్థిక నమూనాల ఆధారంగా.. సరైన సమయంలో తీసుకునే ఆర్థిక, ద్రవ్య విధాన చర్యలు ఆర్థిక వ్యవస్థలోని హెచ్చుతగ్గులను తగ్గించగలవని నిరూపితమయ్యాయి..

## ఫారం-6పై ఎటువంటి తీర్పు వెలువరించలేదు: సుప్రీం కోర్టు

మొదటిపేజీ తరువాయి
బిహార్ 'సర్' ప్రక్రియ విషయంలో సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. కొత్త ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలనుకునేవారు నింపాల్సిన ఫారం-6 లో తాము ఎలాంటి సవరణలనూ ఆమోదించలేదని స్పష్టం చేసింది. తాము బిహార్ సర్‌కు సంబంధించిన తీర్పు వెలువరించినప్పుడు అందులో కొత్త ఫారం-6 లేదని పేర్కొంది. రికార్డుల్ని తమకు సమర్పించినప్పుడు ఆ మార్పుల్ని ఎవరు చేశారో పరిశీలించి, తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. కొత్త ఫారం డిక్లరేషన్‌కు సుప్రీంకోర్టు ఆమోదం ఉందంటూ ఎన్నికల సంఘం చేసిన ప్రకటనని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తప్పుబట్టింది. చట్టబద్ధమైన నిబంధనలు సవరించకుండా ఫారం-6 లో ఎన్నికల సంఘం మార్పులు చేసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. అంతటితో ఆగకుండా అందరినీ నమ్మించేందుకు ఆ ఫారాన్ని సుప్రీంకోర్టు ఆమోదించినట్లు సెప్టెంబరు 26న తప్పుడు ప్రకటన జారీ చేసిందని ఆరోపించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో ఈసీ ఏకపక్ష నిర్ణయాలపై చర్యలకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసిందిద

## ఫారం-6పై ఎటువంటి తీర్పు వెలువరించలేదు: సుప్రీం కోర్టు

మొదటిపేజీ తరువాయి
బిహార్ 'సర్' ప్రక్రియ విషయంలో సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. కొత్త ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలనుకునేవారు నింపాల్సిన ఫారం-6 లో తాము ఎలాంటి సవరణలనూ ఆమోదించలేదని స్పష్టం చేసింది. తాము బిహార్ సర్‌కు సంబంధించిన తీర్పు వెలువరించినప్పుడు అందులో కొత్త ఫారం-6 లేదని పేర్కొంది. రికార్డుల్ని తమకు సమర్పించినప్పుడు ఆ మార్పుల్ని ఎవరు చేశారో పరిశీలించి, తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. కొత్త ఫారం డిక్లరేషన్‌కు సుప్రీంకోర్టు ఆమోదం ఉందంటూ ఎన్నికల సంఘం చేసిన ప్రకటనని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తప్పుబట్టింది. చట్టబద్ధమైన నిబంధనలు సవరించకుండా ఫారం-6 లో ఎన్నికల సంఘం మార్పులు చేసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. అంతటితో ఆగకుండా అందరినీ నమ్మించేందుకు ఆ ఫారాన్ని సుప్రీంకోర్టు ఆమోదించినట్లు సెప్టెంబరు 26న తప్పుడు ప్రకటన జారీ చేసిందని ఆరోపించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో ఈసీ ఏకపక్ష నిర్ణయాలపై చర్యలకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై విచారణ జరిపిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది

## తిరుపతిలో రూ.3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం

మొదటిపేజీ తరువాయి

అమరావతి: తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రూ. 3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. శ్రీవారి భక్తులకు సౌకర్యాలు కల్పించేలా ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్, తితిదే ఉద్యోగుల సొంతింటి కల సాకారానికి నివాస లేఅవుట్ అభివృద్ధికి ఆయన శంకుస్థాపన చేశారు. టౌన్‌షిప్‌లో నాలుగు బ్లాకుల్లో 2,700 గదులు నిర్మించి.. రోజుకు 15 వేల మంది భక్తులకు వసతి సదుపాయాలు కల్పించనున్నారు. రూ. 486 కోట్లతో నాలుగు పిలిగ్రిమ్ ఎమినిటీస్ కాంప్లెక్స్‌ల నిర్మాణం చేపట్టనున్నారు. రూ. 311 కోట్లతో 4,500 వాహనాలు నిలిపే బహుళ అంతస్తుల పార్కింగ్ సదుపాయం, రూ. 90 కోట్లతో 30 బస్‌బేలతో ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్ నిర్మాణానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. తిరుమల కొండపై రద్దీ తగ్గించేందుకు తిరుపతిలో వసతి సౌకర్యాలను విస్తరించనున్నారు. టౌన్‌షిప్‌లో అత్యవసర వైద్య సహాయ కేంద్రాలు, ఆధునిక భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయనున్నారు.

# చేర్లరాయిపల్లిలో నూతన గృహప్రవేశ వేడుక.. కుటుంబ సభ్యులకు ఎ శుభాకాంక్షలు తెలిపిన లింగాయత్ లింగ బలిజ సంఘం ప్రముఖులు

**రాయికోడ్, అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని చేర్లరాయిపల్లి గ్రామానికి చెందిన న్యాలకంటి రేణుక శేఖర్ దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా, రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం మాజీ గౌరవ అధ్యక్షులు ధనంజయ, మాజీ అధ్యక్షులు తుమ్మనపల్లి పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి మనయ్య (రిటైర్డ్ టీచర్), సంఘం కార్యవర్గ సభ్యులు గోవు రాజు, సంగుశెట్టి, గౌరీశ్వర్, చంద్రశేఖర్ పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన





గృహాన్ని సందర్శించి గృహ యజమాని రేణుక శేఖర్ కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి, బహుమతి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా సంఘం సలహాదారులు సింగీతం రవీందర్, న్యాలకంటి గణపతి, రాయికోడ్ మండల వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు కర్బుల్ దాదువై పవన్ కుమార్, ఉపాధ్యక్షులు జగన్ పటేల్, కార్యవర్గ సభ్యులు వీరేందర్ పాటిల్, మల్లికార్జున్ పాటిల్, గ్రామ లింగాయత్ పెద్దలు కాశీ రవికుమార్ పటేల్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బైలంపూర్ గ్రామంలో బతుకమ్మ పండుగ ఏర్పాట్ల పరిశీలన



**సిద్ధిపేట సందేశం టైమ్స్ అక్టోబర్ 13-10-2026**
సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పరిధిలోని ములుగు మండలం బైలంపూర్ గ్రామంలో శనివారం బతుకమ్మ పండుగ ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ మచ్చల కృష్ణ పరిశీలించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు జరుపుకునేలా గ్రామంలోని ప్రధాన చెరువుల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణతో పాటు ఉప సర్పంచ్ కనకయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లాలో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ప్రారంభం

**సంగారెడ్డి, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** సంగారెడ్డి జిల్లాలో ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు చేయూత అందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. సంగారెడ్డి, జహీరాబాద్, జోగిపేట కేంద్రాల్లో ఈ శిక్షణ తరగతులను ప్రారంభించారు. సంగారెడ్డిలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన అనంతరం శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎస్ఐ,






కానిస్టేబుల్ ఉద్యోగాల సాధన కోసం పోటీపడుతున్న అభ్యర్థులకు జనరల్ స్టడీస్, రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ, కరెంట్ అఫైర్స్ తదితర అంశాల్లో నిపుణులచే శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు సమయపాలన పాటిస్తూ క్రమం తప్పకుండా శిక్షణకు హాజరుకావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు చేయూతనందించి, పోలీసు ఉద్యోగాల సాధనలో సరైన మార్గదర్శకత్వం అందించేందుకు ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు పట్టుదలతో శ్రమించి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని కలెక్టర్, ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్, డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఆర్డీఓ రాజన్న, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేటలో ప్రజావాణి కార్యక్రమం.. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ

**జోగిపేట, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం జోగిపేటలోని ఎంపీడీవో




కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిశీలించిన అధికారులు వాటిని త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కొన్ని ఫిర్యాదులను స్థానిక అధికారులు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాగర్ మధుకర్ రెడ్డి, ఎంపీఓ రవీందర్, ఐసీడీఎస్ అధికారి సంగీత, ఎంఏఓ శ్రీహరి, ఏపీఎం దేవేందర్, ఏపీఓ అర్చన, విద్యుత్ శాఖ అధికారి రవి, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ రేణుక, పంచాయతీరాజ్ ఏఈ కృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వినయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి





**మెదక్, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి):** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజావాణిలో అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) అంబదాస్ రాజేశ్వర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 83 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. అందిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని డీఆర్ఓ సూచించారు. అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకుండా ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజావాణికి అందిన అర్జీల్లో భూభారతికి సంబంధించి 33, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 13, పెన్షన్లకు సంబంధించి 4, ఇతర సమస్యలకు సంబంధించి 33 అర్జీలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చిన్నమండవలో పట్టభద్రుల ఓటు నమోదుపై బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

**చింతకాని, అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ చింతకాని ప్రతినిధి):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై చింతకాని మండల బీఆర్ఎస్ నాయకులు చిన్నమండవ గ్రామంలో ఇంటింటా అవగాహన



కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఫారం-18 ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదుకు అవసరమైన విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, ఫొటో తదితర పత్రాల గురించి నాయకులు వివరించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో ఓటరు నమోదు చేసుకునే ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగయ్య నారపోగు, చింతకాని మండల బీఆర్ఎస్ నాయకులు పర్చాగాని ఏడుకొండలు, ఐతం ఆదినారాయణ, చిన్నమండవ స్థానిక నాయకులు మరీదు నరేష్, ఉద్యమ నాయకుడు కొమ్ము కృష్ణ, పర్చాగాని ఎల్లయ్య, కందిమల్ల శ్రీను, లాయర్ బాబు, మరీదు నరసింహారావు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ఎస్పీ నరసింహ ఐపీఎస్

**సూర్యాపేట, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి):** సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీస్ ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వినతులను పరిశీలించారు. ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించడం, వారి సమస్యలను సకాలంలో పరిష్కరించడం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ప్రజల రక్షణ కోసం పోలీసు సిబ్బంది అనుక్షణం విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, సమస్యలు తలెత్తినప్పుడు దాడులకు పాల్పడకుండా ఇరు వర్గాలు పెద్దల సమక్షంలో సామరస్యపూర్వకంగా, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు.



# ఖమ్మం ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను తీసుకురానున్న శ్రీవారి ఆలయం

**ఖమ్మం, అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి శెట్టి సురేష్):**

ఖమ్మం ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను తీసుకురావడంతోపాటు భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టారు. ఖమ్మం నగరంలోని కొత్తగూడెం అల్లీపురంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో నిర్మించనున్న ఈ ఆలయానికి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి, టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తదితరులు భూమిపూజ, శంకుస్థాపన నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా త్రిదండి చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ, రెండు రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న ఖమ్మం నగరంలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయ నిర్మాణం చేపట్టడం శుభపరిణామమని అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో పయనించాలని, సమాజంలో ఐక్యత, సద్భావన, మానవత్వాన్ని పెంపొందించాలని సూచించారు. భగవంతుడి దృష్టిలో కులాలకు అతీతంగా భక్తి, మంచి మనసు, ధర్మబద్ధమైన జీవనానికి ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. వసుధైక కుటుంబ భావన భారతీయ సంస్కృతిలో అంతర్భాగమని, ప్రపంచంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం మన ధర్మంలోని గొప్ప లక్షణమని పేర్కొన్నారు. ఆలయాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా ధర్మం, మానవత్వం, పరస్పర సహకారం, సమాజ శ్రేయస్సును పెంపొందించే ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలవాలని ఆకాంక్షించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో భక్తులందరూ భాగస్వాములు కావాలని





పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా విరాళాలు అందించాలని, ఒక్క ఇటుక అందించినా ఆలయ నిర్మాణంలో భాగస్వాములైనట్లేనని అన్నారు. టీటీడీ అధికారుల ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మంలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీవారి ఆలయానికి భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమానికి విచ్చేసిన త్రిదండి చిన్నజీయర్ స్వామికి, ఆలయ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసిన టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడుకు, టీటీడీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఖమ్మంలోనూ శ్రీవారి ఆలయ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు మాట్లాడుతూ, ఖమ్మంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం ప్రారంభం కావడానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి ప్రధాన కారణమని తెలిపారు. దేశవ్యాప్తంగా టీటీడీ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కార్యక్రమాలు చేపడుతున్నామని, వచ్చే ఏడాది కాలంలో ఐదు వేల ఆలయాలను నిర్మించాలనే ప్రణాళిక ఉందని వెల్లడించారు. ఖమ్మంలో సుమారు రూ.100 కోట్ల విలువైన భూమిని ఆలయ నిర్మాణం కోసం కేటాయించేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషకరమన్నారు. టీటీడీ నిబంధనల ప్రకారం స్థానిక ఆలయ నిర్మాణానికి 25 శాతం నిధులను స్థానిక భక్తులు సమకూర్చాల్సి ఉంటుందని వివరించారు. ఆలయ నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ. శరత్ మాట్లాడుతూ, టీటీడీ నమూనాలో ఖమ్మంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మితం కావడం ఈ ప్రాంత ప్రజలకు విశేషమని, భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆలయ నిర్మాణానికి పలువురు ప్రజాప్రతినిధులు విరాళాలు ప్రకటించారు. ఎంపీ బండి పార్థసారథి రెడ్డి రూ.60 లక్షలు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.50 లక్షలు, ఎమ్మెల్సీ తాతా మధు రూ.25 లక్షలు విరాళంగా ప్రకటించారు. కార్యక్రమంలో భోజన ఏర్పాట్లు చేసిన వ్యక్తి కూడా ఆలయ నిర్మాణానికి అదనంగా రూ.11 లక్షలు విరాళంగా అందించారు. విరాళాలు ప్రకటించిన దాతలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. భక్తులందరూ తమ వంతు సహకారం అందించి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ. శరత్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# నూజివీడు సీడ్స్ ఆధ్య పత్తి రకంతో అధిక దిగుబడులు

**వట్‌పల్లి, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం మరవెల్లి గ్రామానికి చెందిన రైతు పాండరి సాగు చేసిన నూజివీడు సీడ్స్ ఆధ్య 1134 మెగా పత్తి క్షేత్రాన్ని పరిశీలించేందుకు చుట్టుపక్కల గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సీడ్స్ ప్రతినిధులు ప్రవీణ్ రెడ్డి (సీఓ), సీనియర్ రీజినల్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొని పత్తి రకం ప్రత్యేకతలను రైతులకు వివరించారు. ఆధ్య పత్తి రకం త్వరగా కాపుకు వచ్చి రెండో పంట సాగుకు అనుకూలంగా ఉంటుందని, అన్ని రకాల నేలల్లో సాగు చేసుకోవచ్చని తెలిపారు. చీడపీడలను తట్టుకోవడంతో పాటు టొబాకో స్ట్రీక్ వైరస్ ప్రభావాన్ని, అధిక వర్షాలను, బెట్ట పరిస్థితులను తట్టుకుని దిగుబడి అందించే లక్షణాలు ఉన్నాయని వివరించారు. అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసుకోవడానికి కూడా ఈ రకం అనుకూలంగా ఉండటంతో దిగుబడులు పెరిగే



అవకాశం ఉందన్నారు. రైతు పాండరి పత్తి క్షేత్రంలో ఒక్కో మొక్కకు సగటున 60 నుంచి 84 వరకు పత్తి కాయలు ఉన్నట్లు పరిశీలించారు. ఈ క్షేత్రంలో ఎకరానికి 12 నుంచి 14 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. వివిధ వాతావరణ పరిస్థితుల్లోనూ ఆధ్య పత్తి రకం పనితీరును క్షేత్రస్థాయిలో రైతులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులను సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక డీలర్, పాండరి ఫర్టిలైజర్స్ యజమాని వి. శంకరయ్య, నూజివీడు సీడ్స్ టీమ్ లీడర్ ప్రవీణ్ రెడ్డి, గ్రామ రైతులతో పాటు చుట్టుపక్కల




గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఆధ్య పత్తి రకం ద్వారా అధిక దిగుబడులు, ఆదాయం పొందవచ్చని రైతులు అభిప్రాయపడగా, ఈ రకాన్ని సాగు చేసేందుకు పలువురు రైతులు ఆసక్తి చూపించారు.

# మార్షల్ ఆర్ట్స్‌లో సత్తా చాటిన హోంగార్డు కుమార్తె.. అంతర్జాతీయ స్థాయిలో 16 బంగారు పతకాలు

**మెదక్, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**

మార్షల్ ఆర్ట్స్‌లో అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి 16 బంగారు పతకాలు సాధించడంతో పాటు గ్లోబల్ మార్షల్ ఆర్ట్స్ బ్రూస్ లీ అవార్డును అందుకున్న మెదక్ జిల్లా హోంగార్డు నమ కృష్ణ కుమార్తె నమ నితన్య సిరిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ అభినందించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నితన్య సిరిని శాలువాతో సత్కరించి, సర్టిఫికెట్‌తో పాటు అవార్డును అందజేశారు. మార్షల్ ఆర్ట్స్‌లో ఆమె సాధించిన విజయాలను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. నమ నితన్య సిరి ప్రస్తుతం ఇగ్నైట్ ఐఏఎస్ అకాడమీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. విద్యాభ్యాసంతో పాటు క్రీడల్లోనూ రాణిస్తున్న ఆమె గత ఎనిమిదేళ్లుగా మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతూ పలు విజయాలను సాధించింది. బ్లాక్ బెల్ట్ డాన్-2 సాధించిన నితన్య సిరి, మలూరి నాగేశ్ మాస్టర్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందుతోంది. హోంగార్డు కుటుంబానికి చెందిన నితన్య సిరి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం మెదక్ జిల్లాకు గర్వకారణమని ఎస్పీ పేర్కొన్నారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని తమ ప్రతిభను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రంగనాథ్, ఆర్ఐ శైలేందర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# బోనకల్లు మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన లింగాల కమల్ రాజు



**బోనకల్లు, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**

ఖమ్మం జిల్లా బోనకల్లు మండల పరిధిలోని రావినూతల, ఆళ్లపాడు గ్రామాల్లో పలు కుటుంబాలను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్ రాజు పరామర్శించారు. రావినూతల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షుడు పొందూరు కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన లింగాల కమల్ రాజు కృష్ణయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆళ్లపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పారా కోటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొమ్మినేని ఉపేందర్, ముదావత్ సైదా, మండల నాయకులు పారా ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు, కొనకంచి నాగరాజు, ఉపసర్పంచ్ బండి నాగేశ్వరరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోసానిపేటలో తొలిసారి దుర్గాభవాని విగ్రహ ప్రతిష్ఠ.. ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



**అందోల్, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా అందోల్ మండల పరిధిలోని పోసానిపేట గ్రామంలో తొలిసారిగా దుర్గాభవాని మాత విగ్రహాన్ని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామ యువకులందరూ ఐక్యంగా ముందుకు వచ్చి, గ్రామ పెద్దల సహకారంతో పోసానిపేట హనుమాన్ మందిరం ఎదుట దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలకు గ్రామస్తులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. గ్రామంలో తొలిసారిగా ఇంత ఘనంగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తుండటంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యువకుల ఐక్యత, గ్రామ పెద్దల సహకారం, భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రితిన్స్ అకాడమీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నారాయణఖేడ్, అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**

నారాయణఖేడ్ పట్టణంలోని రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ స్టడీ హాల్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అకాడమీలో విద్యార్థులు అందంగా బతుకమ్మలను తయారు చేసి, రితిన్స్ అకాడమీ డైరెక్టర్, మోటివేషనల్ స్పీకర్ ప్రకాష్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి సంగీతతో పాటు విద్యార్థులు ఉత్సాహంగా బతుకమ్మ ఆడుతూ వేడుకలను జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను సమీపంలోని చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

# జహీరాబాద్ నియోజకవర్గ యువతకు 45 రోజుల పాటు ఉచిత పోలీస్ శిక్షణ

ఝరాసంగం మండల్ సందేశం టైమ్స్ ప్రతినిధి అక్టోబర్ 13



సంగారెడ్డి జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ ఆలోచన మేరకు సంగారెడ్డి పోలీసుల ఆధ్వర్యంలో జహీరాబాద్ సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన యువతకు పోలీస్ కానిస్టేబుల్, సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) ఉద్యోగాల కోసం 45 రోజుల పాటు ఉచిత శిక్షణ అందిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఫైన్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ నుంచి అనుభవజ్ఞులైన లెక్చరర్లను రప్పించి అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. పోలీస్ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఉన్న గ్రామీణ ప్రాంత యువతకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడనుంది. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ ఉద్యోగాల సాధన దిశగా ముందుకు సాగాలని పోలీస్ అధికారులు సూచిస్తున్నారు.

# రైతు నేస్తం కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



రామాయంపేట, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులతో వ్యవసాయ సంబంధిత అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించారు. రైతులకు సంబంధించిన సమస్యలు, వ్యవసాయ రంగంలో తీసుకోవాల్సిన చర్యలు, సాగుకు సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సీపీఓ సురేష్, రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, వైస్ చైర్‌పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, నాలుగో వార్డు కౌన్సిలర్ బైరం స్వప్న కుమార్, ఏడో వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా, 11వ వార్డు కౌన్సిలర్ డాకీ శ్యామల స్వామి, రెండో వార్డు కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్, ఆదర్శ రైతు అశోక్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాంసాన్‌పల్లిలో గాయత్రీ దేవి రూపంలో నవదుర్గ భవాని దర్శనం

అందోల్ అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి):



సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం రాంసాన్‌పల్లి గ్రామంలో భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు నవదుర్గ భవాని మాత శ్రీ గాయత్రీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో నామస్మరణ చేశారు. శ్రీ గాయత్రీ దేవి జ్ఞానం, వివేకం, సత్యమార్గంలో నడిచే లక్షణాలను ప్రసాదించే జగన్మాతగా భక్తులు విశ్వసిస్తారు. నిర్మలమైన మనసుతో అమ్మవారిని ఆరాధిస్తూ, ఆమె అనుగ్రహంతో సకల శుభాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై, వారి కుటుంబాలపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పండుగ హనుమంతు, ఉపసర్పంచ్ పృథ్వీరాజ్, మాందాపురం మల్లేష్ గౌడ్, పట్నం మొగులయ్య, రాయిని జోగేందర్, రఘు, కుమ్మరి శివకుమార్, పండుగ లక్ష్మణ్, నీరుడి గోపాల్, చర్ల శ్రీనివాస్, సంగం శంకర్, లింగాయపల్లి శంకు, పైతర వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచ గడీ సెంటర్‌లో అంగరంగ వైభవంగా అమ్మవారి పూజలు

నాగులవంచ, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి శెట్టి సురేష్):



ఖమ్మం జిల్లా నాగులవంచ గ్రామంలోని గడీ సెంటర్‌లో శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి, కనకదుర్గమ్మ అమ్మవార్ల పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవార్ల నామస్మరణతో గడీ సెంటర్ మార్మోగగా, ప్రత్యేక పూజలు, గోపూజ, పంచహారతి, బతుకమ్మ సంబరాలతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అయ్యగారు దాములూరి నాగేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పొన్నం శ్రీనివాసరావు--చిట్టెమ్మ దంపతులు, అంబటి రాజేంద్రప్రసాద్--శ్రీలక్ష్మి దంపతులు, ఆళ్ల మాధవరావు--అరుణ దంపతులు పీటలపై ఆశీనులై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిపారవశ్యంతో సాగిన పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అమ్మవార్ల దర్శనం కోసం మహిళలు, కనకదుర్గమ్మ మాలధారులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గడీ సెంటర్ కిటకిటలాడింది. పూజలు, హారతులు, బతుకమ్మ సంబరాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, సామినేని అప్పారావు, ఆలస్యం బసవయ్య, అంబటి శాంతయ్య, ఆలస్యం రవి, ఏటుకూరి రవి, తోటకూరి చిన్న, బోడేపూడి కిరణ్, కోలేటి పెద్ద బ్రహ్మం, కోలేటి పుల్లయ్య, కిలారు నరసింహారావు, ఆలస్యం శ్రీను, అంబటి వెంకటేశ్వర్లు, ఆలస్యం సుధాకర్, తాత శ్రీను, తోటకూరి వెంకట నరసయ్య, ఆలస్యం వెంకటరావు, కమిటీ సభ్యులు కన్నేటి శ్రీరామ్, నెల్లూరి సురేష్, కాసరగడ్డ సాత్విక్, కిలారు తరుణ్ కుమార్, ఆలస్యం రాజేష్, తన్నీరు ప్రవీణ్, హరికృష్ణారెడ్డి, యడ్లపల్లి గౌతమ్, తోటకూరి చైతన్య, పొన్నం అభిలాష్, బండి అనిల్, ఆలస్యం రామారావు, అంబటి లాచయ్య, చావా జస్వంత్, తోట గౌతమ్, బోడేపూడి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కరువు ముప్పు.. రెండో పంట వేయొద్దని మంత్రి పొంగులేటి విజ్ఞప్తి

ఖమ్మం, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
తెలంగాణ రాష్ట్రంలో రానున్న కాలంలో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు, నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, కరువు ముప్పును దృష్టిలో ఉంచుకుని రైతులు రెండో పంట సాగు చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా చేయడం సవాలుగా మారుతోందని, బయటి మార్కెట్ నుంచి విద్యుత్ కొనుగోలు చేయాలన్నా యూనిట్‌కు రూ.15 చెల్లించేందుకు సిద్ధమైనా సరిపడా విద్యుత్ లభించని పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు రెండో పంట సాగు చేస్తే ప్రభుత్వం అవసరమైన నీరు, విద్యుత్‌ను అందించడంలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని, ఫలితంగా రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. ప్రజలందరూ విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని, రైతులు ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. వర్షాభావ పరిస్థితులు, తాగునీరు, సాగునీటి కొరత, విద్యుత్ సమస్యలను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్గ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంక్షోభ నివారణకు తీసుకోవాల్సిన ప్రత్యామ్నాయ చర్యలపై చర్చిస్తామని, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అండగా నిలవాలని కోరుతూ తీర్మానం చేసే అంశాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు. త్వరలోనే అన్ని రాజకీయ పార్టీల నేతలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఎల్‌నినో ప్రభావం, కరువు నివారణ చర్యలపై వారి సూచనలు, సలహాలు స్వీకరిస్తామని మంత్రి వెల్లడించారు. రైతులు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ నిర్ణయాలు తీసుకోవాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఆర్థిక నష్టాలను నివారించుకోవాలని సూచించారు.



# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి: అదనపు కలెక్టర్లు

సంగారెడ్డి, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి)
: ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ ప్రజావాణిలో అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు పాండు, సంగీత సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 69 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు వాటి



పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. డివిజన్ల వారీగా సంగారెడ్డి నుంచి 15, నారాయణఖేడ్ నుంచి 2, జహీరాబాద్ నుంచి 2 అర్జీలు అందగా, కలెక్టరేట్‌లో 50 అర్జీలు స్వీకరించారు. అందోల్ డివిజన్ నుంచి ఎలాంటి అర్జీలు అందలేదు. ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించాలని అదనపు కలెక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వసంతకుమారి, హౌసింగ్ పీడీ చలపతిరావు, అదనపు డీఆర్డీఓ బాలరాజ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అడ్వకేట్ ఆర్. గౌతమి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఈఈ ఎస్.కె. పాషా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి.. బాధితులకు సత్వర న్యాయం అందించాలి

సంగారెడ్డి, అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి):



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి చట్టపరమైన పరిష్కారం అందించేందుకు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి, వారి సమస్యలను ఓపికగా విని ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో తమ సమస్యకు పరిష్కారం లభించని పక్షంలో ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి, చట్టపరమైన పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమం ఒక వేదికగా నిలుస్తుందని ఎస్పీ పేర్కొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి



మెదక్, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి): ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై చట్టప్రకారం, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయకుండా, విచారణ పురోగతిని ఫిర్యాదుదారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడంతోపాటు, వారి సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు.

## పటిష్ట ప్రణాళికతో రీసర్వే నిర్వహించాలి




మెదక్, అక్టోబర్ 13 (సందేశం టైమ్స్ ప్రతినిధి): గ్రామాల్లో పటిష్టమైన ప్రణాళికతో రీసర్వే నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవెన్యూ, సర్వే అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియలో రెవెన్యూ, సర్వే అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. గ్రామాల్లో రైతులకు రీసర్వేపై అవగాహన కల్పించడంతో పాటు వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ఇప్పటికే రీసర్వే పూర్తయిన గ్రామాల్లో 9(2) నోటీసులు అందుకున్న వారి అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రీసర్వే కార్యక్రమాన్ని రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని సూచించారు. పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగినప్పుడే రీసర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజలు, రైతులు అడిగే సందేహాలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వగలమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, ఏడీ సర్వే కిషన్, రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సీనియర్ అసిస్టెంట్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గా 2వసారి వెంకట్రాంరెడ్డి ఎన్నిక

సిద్దిపేట జిల్లా సందేశం టైమ్స్ ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ అక్టోబర్ 13-10-2026

జగదేవ్ పూర్ మండలం పల్లిపల్లి గ్రామానికి చెందిన తాడూరి వెంకట్రాంరెడ్డి శ్రీ కొండపోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గా రెండోసారి ఎన్నిక కావడంతో



గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రెండోసారి డైరెక్టర్ గా ఎన్నిక కావడం పట్ల ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల ఐక్యతతోనే సమాజ అభివృద్ధి..

**– లింగంపేటలో 20 గ్రామాల పెద్దల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణ**

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి): సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో సంత్ శిరోమణి గురు రవిదాస్ మహరాజ్ 650వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని లింగంపేట మండలంలోని 20 గ్రామాల గ్రామ పెద్దల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. జి.ఎన్.ఆర్. గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సర్పంచులు, ఉపసర్పంచులు, వేదిక బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20 గ్రామాల నుంచి హాజరైన గ్రామ పెద్దలను సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారికి గురువుల చిత్రపటాలు, సామాజిక సమరసత భావాలను పెంపొందించే సాహిత్యాన్ని అందజేశారు. గ్రామాల అభివృద్ధి, సామాజిక ఐక్యత, సోదరభావం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సామాజిక సమరసత వేదిక అఖిల భారత కళా విభాగం కన్వీనర్, తెలంగాణ ప్రాంత కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ, భారతదేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని అన్నారు. పూర్వం గ్రామీణ సమాజంలో కులమతాలకు అతీతంగా ప్రజలు అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లలా ఆత్మీయంగా మెలిగేవారని, పరస్పర సహకారం, సోదరభావంతో జీవించేవారని పేర్కొన్నారు. విభజించి పాలించే విధానాల వల్ల సమాజంలో విభేదాలు పెరిగి ప్రజల మధ్య దూరాలు ఏర్పడ్డాయని తెలిపారు. భారతీయ సంస్కృతిలోని ఐక్యతా భావాన్ని, దేశ ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కుల, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలంతా పరస్పర గౌరవంతో మెలగాలని పిలుపునిచ్చారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ముందుండి ప్రజల మధ్య ఆత్మీయ సంబంధాలను బలోపేతం చేయాలని, ప్రతి గ్రామంలో సోదరభావం, సామాజిక సమరసత పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఒక కుటుంబంలా కలిసిమెలిసి జీవించినప్పుడే నిజమైన సామాజిక ఐక్యతతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సంయోజక్ సంగన్న గారి బాల్‌రాజ్ గౌడ్, జిల్లా సంయోజక్



దత్తు రావు, మహిళా కన్వీనర్ సోలంకి రవళి, గౌరవ అధ్యక్షులు తుమ్మ రాంచంద్రం, జిల్లా అధ్యక్షులు అమృత రాజేందర్, ప్రధాన కార్యదర్శి మన్నే కృష్ణ, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి జంగం ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ భాస్కర్ రావు, ఆస రాజేశ్వర్, భగత్, లాల్ సింగ్, గోవర్ధన్ రెడ్డి తదితరులతో పాటు 20 గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు, సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.
8

## కామారెడ్డిలో వృద్ధురాలి హత్య, దోపిడీ కేసు ఛేదన..

**–పనిమనిషి, ఆమె భర్త అరెస్ట్.. 8 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం**

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి): కామారెడ్డి పట్టణంలోని ముష్రీబ్‌బాగ్‌లో వృద్ధురాలి హత్య, బంగారు ఆభరణాల దోపిడీ కేసును పట్టణ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో వృద్ధురాలి ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తున్న మహిళతో పాటు ఆమె భర్తను అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు 8 తులాల బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసును ఛేదించిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించారు. పక్కా పథకంతో హత్య.. ఆభరణాల అపహరణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి పట్టణంలోని ముష్రీబ్‌బాగ్‌కు చెందిన చిట్యాల్ అనసూయ (66)ను సెప్టెంబర్ 29న సాయంత్రం 6 నుంచి 7.30 గంటల మధ్య హత్య చేసి, ఆమె ధరించిన బంగారు ఆభరణాలను అపహరించారు. ఇంటికి తిరిగి వచ్చిన భర్త, అనసూయ మంచంపై అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించారు. ఆమె మెడపై గాయాలు ఉండటంతో పాటు బంగారు పుస్తెల తాడు, రెండు ఉంగరాలు, చెవి ఆభరణాలు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పట్టణ పోలీసులు హత్య, దోపిడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎస్. మధుసూదన్ పర్యవేక్షణలో పట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టర్ బి. నరహరి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సంఘటనా స్థలంలో లభించిన ఆధారాలు, సాంకేతిక సమాచారాన్ని విశ్లేషిస్తూ దర్యాప్తు కొనసాగించారు. ఈ క్రమంలో మృతురాలి ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తున్న బోసు రజితపై అనుమానం రావడంతో ఆమె కదలికలపై నిఘా పెట్టారు. అనంతరం రజిత, ఆమె భర్త బోసు నర్సింగ్‌ను గంజ్ పాతశాల సమీపంలో అదుపులోకి తీసుకుని విచారించగా నేరానికి సంబంధించిన వివరాలు వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేసి హత్య పోలీసుల విచారణ ప్రకారం.. పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రజిత, నర్సింగ్‌లు అనసూయ ఇంట్లోని బంగారు ఆభరణాలను దొంగిలించాలని పథకం వేసుకున్నారు. తమను అనసూయ గుర్తుపడుతుందనే భయంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. సెప్టెంబర్ 29న అనసూయ భర్త ఇంటి నుంచి బయటకు వెళ్లిన సమయంలో రజిత తన భర్త నర్సింగ్‌తో కలిసి ఇంట్లోకి ప్రవేశించింది. అనసూయ పూజ చేస్తున్న సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేసి, ఆమెను కిందపడేసి మరో గదిలోకి ఈడ్చుకెళ్లారు. అనంతరం తువ్వాలుతో గొంతు బిగించి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత ఆమె ధరించిన బంగారు పుస్తెల తాడు, రెండు ఉంగరాలు, చెవి ఆభరణాలను తీసుకెళ్లారు. అనుమానం రాకుండా రజిత యథావిధిగా పనిమనిషిగా ఇంటికి వెళ్తూ వచ్చినట్లు నటించిందని పేర్కొన్నారు. గతంలోనూ బంగారు ఆభరణాల చోరీ విచారణలో రజితకు గతంలోనూ చోరీ కేసుకు సంబంధించిన నేర చరిత్ర ఉన్నట్లు వెల్లడైందని పోలీసులు తెలిపారు. 2023




సెప్టెంబర్‌లో కామారెడ్డిలోని భూమయ్య ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తున్న సమయంలో, ఇంట్లో ఎవరూ లేని సందర్భంలో సుమారు 4 తులాల బంగారు పుస్తెల తాడు, 5 గ్రాముల బంగారు చెవి కమ్మలను దొంగిలించినట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. నిందితులు వీరే.. స్వాధీనం చేసుకున్న సొత్తు ఈ కేసులో అరెస్టయిన వారు కామారెడ్డిలోని బతుకమ్మ కుంటకు చెందిన బోసు రజిత (40), ఆమె భర్త బోసు నర్సింగ్ (48). వారి నుంచి బంగారు పుస్తెల తాడు, రెండు బంగారు ఉంగరాలు, చెవి ఆభరణాలు కలిపి సుమారు 8 తులాల బంగారం, నిందితురాలి సెల్‌ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టర్ బి. నరహరి, ఎస్ఐ రంగారావు, కానిస్టేబుళ్లు రామస్వామి, రాజు నాయక్, సంపత్‌లను జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర అభినందించారు. విధి నిర్వహణలో వారి అంకితభావాన్ని, ప్రతిభను ప్రశంసించారు.
6

## యువత క్రీడారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**– రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**– పాల్వంచలో వరుణ్ స్కేటింగ్ & కరాటే అకాడమీని ప్రారంభించిన – కొత్వాల**

**– అకాడమీ డైరెక్టర్ ఏడుకొండలు యాదవ్ ని అభినందించిన ప్రజాప్రతినిధులు.**

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి): నేటి యువత క్రీడారంగంలో రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాల్వంచ సొసైటీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని 45వ డివిజన్ లోని ముజిందర్ ఎస్టేట్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన వరుణ్ స్కేటింగ్ అండ్ కరాటే అకాడమీని సోమవారం శ్రీకొత్వాల ప్రారంభించారు. అకాడమీ డైరెక్టర్ ఏడుకొండలు యాదవ్ ని ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ చిన్నారులు, యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడములో కరాటే, స్కేటింగ్ వంటి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతో పాటుక్రీడలకు ప్రాధాన్యత కల్పించేలా కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ తడకమల్ల ప్రణీత్, కార్పొరేటర్లు డాక్టర్ బి.ఎస్



రావు, కొత్వాల విమలాదేవి, బానోత్ బాలునాయక్, దంతెబోయిన నరేష్, సీరపు సుగుణ, ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్కేటింగ్ కోచ్ కె. సురేష్, ప్రముఖ వైద్యులు సునీల్, కిరణ్, ముజిందర్ ఎస్టేట్ యజమాని దీపక్, కరాటే మాస్టర్ డి. వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి మూడు ఫిర్యాదులు..

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల స్థాయిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మూడు ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో రఫీ అహ్మద్



తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్ రావు, విద్యాశాఖ అధికారి రాములు, ఎంపీఓ తరచంద్, హౌసింగ్ ఏఈ అనూష, ఏవో నరసయ్య, ఏపీఎం సువర్ణతో పాటు వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ఎడమ కాలువకు 6,000 క్యూసెక్కుల నీటి విడుదల

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి):



నాగార్జునసాగర్ ఎడమ కాలువకు 6,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు ఎన్నెస్పీ (చీఫా) అధికారులు తెలిపారు. కాలువ ద్వారా నీటి విడుదలతో ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీటి విషయంలో ఊరట లభించనుంది. నీటి విడుదలపై రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ట్రాఫిక్ కు ఇబ్బందిగా మారిన చెన్నై షాపింగ్ మాల్

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
ఆర్మూర్ లో కొత్త బస్టాండ్ ఎదుట షాపింగ్ మాల్ ను ఏర్పాటు చేశారు. కానీ ప్రజలకు చాలా ఇబ్బంది కరంగా ఉంది. వాహనాలు, బైక్లు, ప్రభుత్వ వాహనాలు, బస్సులు, కార్లు, కాళీ నడక చేసే ప్రజలు చాలా



ఇబ్బందికరంగా ఉంది. కొత్త బస్టాండ్ నుండి పిసా మల్లన్న గుడి వరకు ట్రాఫిక్ జామ్ అవుతుంది. ప్రజలు ఆందోళన చెందుతున్నారు. షాపింగ్ మాల్ పెడితే ఊరు బయట పెట్టాలని అని బస్టాండు ముందట నిర్వహించారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# గాయత్రి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి):



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో శ్రీదేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఈరోజు తెలంగాణ చౌరస్తాలో అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో మంగళాహారతులతో నైమిద్యాలతో పూజలు నిర్వహించారు.

# దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ వీధుల్లోకి వచ్చి పోరాటం చేస్తుండు

**- ఆయనకు మద్దతుగా మనమందరం వీధుల్లోకి రావాల్సిందే జగ్గారెడ్డి పిలుపు**

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
మన అధినేత రాహుల్ గాంధీ ఢిల్లీ రోడ్ల పై ఉంటే మనం ఇళ్లలో పడుకోవడం కరెక్టేనా రాహుల్ గాంధీ పోరాటానికి కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు దేశ ప్రజలందరూ మద్దతు ఇవ్వాలి దేశం లో ఓట్ చోరీ జరుగుతుంది. బీజేపీ ప్రజల హక్కులను కాలరాస్తోంది ఇదే విషయాన్ని ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త మరో పదిమందికి ప్రచారం చేయాలి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు రాహుల్ గాంధీ



పోరాటం ఆపబోనని ప్రకటించారు ఆయన డిమాండ్ నెరవేరేవరకు ఆయనకు మద్దతు గా సంగారెడ్డి లో నా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది సంగారెడ్డి లో రాహుల్ గాంధీకి మద్దతుగా జరిగిన భారీ ర్యాలీలో స్పష్టం చేసిన జగ్గారెడ్డి

# ప్రత్యామ్నాయ పంటల సాగుతో అధిక ఆదాయం..

**-నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదలను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటూ, పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులు, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సోమవారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వరికి బదులుగా చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. చిన్నమల్లారెడ్డి రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలమట్టాలు సగటున నాలుగు మీటర్ల మేర తగ్గాయని పేర్కొన్నారు. రైతులు నీటిని పొదుపుగా వినియోగిస్తూ కంది, పెసర, మినుములు, శనగలు, వేరుశనగ, పొద్దుతిరుగుడు, జొన్న, మొక్కజొన్న వంటి పంటలను నేల స్వభావం, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయాలని సూచించారు. జిల్లాలోని 72 రైతు వేదికల్లో నిర్వహించిన సమావేశాల్లో సుమారు 5,000 మంది రైతులు, 200 మంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నట్లు తెలిపారు. సమగ్ర వ్యవసాయంతో అదనపు ఆదాయం పంటల వైవిధ్యం, సహజ వ్యవసాయ పద్ధతులతో తక్కువ పెట్టుబడితో మెరుగైన ఆదాయం పొందవచ్చని రైతు శ్రీకాంత్ తన అనుభవంతో నిరూపిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. మూడు ఎకరాల్లో పసుపు, ఉల్లిగడ్డ, కూరగాయలు, పెసర్లు, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలను సాగు చేస్తూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నారని వివరించారు. వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు పొలంలో నీటి కుంటను ఏర్పాటు చేసుకోవడంతో పాటు, నేల సారాన్ని పెంచేందుకు పెసర్లను పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. అర ఎకరంలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ ద్వారా మొదటి ఏడాది రూ. 1.50 లక్షలు, రెండో ఏడాది రూ. 3 లక్షలు, మూడో ఏడాది నుంచి సుమారు రూ. 5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నట్లు రైతు శ్రీకాంత్ వెల్లడించారని కలెక్టర్ తెలిపారు. పామాయిల్‌తో పాటు అంతర పంటల సాగు గాంధారి మండలం గుడిమెట్ గ్రామానికి చెందిన ఓ రైతు పామాయిల్ సాగుతో పాటు అంతర పంటలను సాగు చేస్తూ అదనపు ఆదాయం పొందుతున్నారని కలెక్టర్ వివరించారు. గతంలో 15 ఎకరాల్లో సోయాబీన్, మొక్కజొన్న, వరి సాగు చేసిన ఆ రైతు, 2023 జూన్‌లో పామాయిల్ సాగు ప్రారంభించినట్లు తెలిపారు. పామాయిల్ తోటలో మొదటి ఏడాది పత్తి, మునగ, రెండో ఏడాది మునగ, కంది సాగు చేయగా, ప్రస్తుతం మూడో ఏడాది బంతిపూల సాగు చేపట్టినట్లు పేర్కొన్నారు. మొదటి కోతలో మూడు క్వింటాళ్ల వరకు పామాయిల్ దిగుబడి వచ్చిందని, పంట విక్రయించిన మూడు, నాలుగు రోజుల్లోనే



డబ్బులు ఖాతాలో జమ కావడం సంతృప్తినిచ్చిందని రైతు తెలిపినట్లు వివరించారు. నీటి వసతి తగ్గడంతో గతంలో నాలుగు నుంచి ఐదు ఎకరాల్లో సాగు చేసిన వరిని ప్రస్తుతం ఇంటి సమీపంలోని ఒక ఎకరానికే పరిమితం చేసినట్లు, రానున్న యాసంగిలో ఆ ఎకరంలోనూ వరికి బదులుగా మునగ సాగు చేయాలని నిర్ణయించినట్లు రైతు వెల్లడించారు. రైతులు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపడుతూ నీటి సంరక్షణ, నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల వైవిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీమాయాల లక్ష్మి, కామారెడ్డి ఏఎంసీ చైర్మన్ ధర్మగోని లక్ష్మి, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి జ్యోతి, తహసీల్దార్ హిమబిందు, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, రైతులు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హామీలు ఇచ్చినా పనులు మొదలుకాలేదు.. ప్రశ్నిస్తే కమిషనర్ అసహనం..

**-టెండర్ రద్దు అయ్యిందని ఫోన్ లో వివరించిన షబ్బీర్ అలీ**

**-రీ టెండర్ చేస్తాం అని తెలిపి కాపీ ఇస్తా.. నా ఛాంబర్ లోకి రండి అని లోపలికి వెళ్ళిన కమిషనర్**

**-22వ వార్డు నివాసితులతో ఆయన మాట్లాడిన తీరు చర్చనీయాంశంగా మారింది**

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
కామారెడ్డి పట్టణంలోని రాజీవ్‌నగర్ డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరిన కాలనీవాసులకు మున్సిపల్ కమిషనర్ పర్వతాల నుంచి అసహనం ఎదురైంది. రోడ్లు, డ్రెయినేజీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన 22వ వార్డు నివాసితులతో ఆయన మాట్లాడిన తీరు చర్చనీయాంశంగా మారింది. 'పనులు చేస్తామని చెప్పాను కదా.. మళ్లీ ఈ డ్రామాలేంటి?' అంటూ కమిషనర్ వ్యాఖ్యానించడంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్‌నగర్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రూ. 2 కోట్లు మంజూరు చేసినట్లు కాలనీవాసులు తెలిపారు. నిధులు మంజూరై ఎనిమిది నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడంతో అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లేందుకు మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరం అక్కడికి వచ్చిన కమిషనర్ పర్వతాలు, టెండర్ రద్దు కావడం వల్లే పనుల్లో జాప్యం జరిగిందని వివరించారు. తిరిగి ప్రతిపాదనలు సిద్ధం చేసి టెండర్లు నిర్వహించి పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి ఫోన్ చేసి కాలనీవాసులతో మాట్లాడించారు. అయితే, కమిషనర్ సూచన మేరకు ఆయన ఛాంబర్‌కు వెళ్లిన కొందరు కాలనీవాసులకు మరోసారి అసహనకర పరిస్థితి ఎదురైంది. 'అక్కడే మాట్లాడాను కదా.. మళ్లీ ఎందుకొచ్చారు?' అని కమిషనర్ అనడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం బయటకు వచ్చిన కమిషనర్‌ను కాలనీవాసులు తమ సమస్యలపై నిలదీయగా, 'నాకేం పనులు లేవనుకుంటున్నారా? మీ కోసమే ఉంటానా? మళ్లీ ఈ డ్రామాలేంటి?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. సమస్యలు చెప్పుకుంటే డ్రామాలా? తమ ఇబ్బందులను



పరిష్కరించాలని కోరడం తప్పా అని కాలనీవాసులు ప్రశ్నించారు. నెలల తరబడి ఎదురుచూస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను ఓపికగా విని పరిష్కరించాల్సిన అధికారులు ఇలా మాట్లాడటం సరికాదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజీవ్‌నగర్ డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద రోడ్లు, డ్రెయినేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

13

# జాకోరా గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి**

అక్టోబర్ 12 (సందేశం టైమ్స్ ప్రతినిధి):
వర్ని మండలం జాకోరా గ్రామంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ రామదూత దేవి మండలి ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించిన అమ్మవారిని పోచారం శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగతో జాకోరా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

